## ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్..

# హరిప్రియ గెలుపు ఖాయం

- రాష్ట్రం కోసం పోరాడే గొంతు కేసిఆర్ ది..
- గోదావరి జలాలతో రైతులకు నీరు..
- సింగరేణి మనుగడను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ దే..
- 15 రోజుల్లోనే కోమారారం, బోడు మండలాల ఏర్పాటు..
- రాహుల్ గాంధీ,మోడీలకు బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రస్తావనేది..?
- అసైన్డ్ భూముల యజమానులకు హక్కులు..
- స్కాం చేయాలి.. రాష్ట్రాన్ని మింగాలని ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయి..

## కేటీఆర్ రాకతో జనసంద్రంగా ఇల్లందు..





**ఇల్లందు,నవంబర్19(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్..ఇల్లందులో హరిప్రియ నాయక్ గెలుపు ఖాయమని పురపాలక,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో రోడ్ షో నిర్వహిస్తూ జోష్ పెంచారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఇల్లందులో ఆయన పర్యటించి మాట్లాడారు.ఎన్నికలంటే తలరాతలు మార్చుకునే ఒక గొప్ప అవకాశమన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వచ్చాయాంటే చాలు టూరిస్టులు వచ్చి మాకో ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రచారం చేస్తారన్నారు.ఒక్క ఛాన్స్ కాదు ఏకంగా 11 సార్లు అవకాశం కల్పిస్తే కరెంట్ ఇచ్చారా?మంచినీళ్లు ఇచ్చారా?సాగునీళ్లు ఇచ్చారాకేసీఆర్ కిట్ ఇచ్చారా?పోడు పట్టాలు ఇచ్చారా?కళ్యాణ లక్ష్మి వచ్చిందా?అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు.రాహుల్ గాంధీ, మోడీ ఇల్లందు నియోజకవర్గ చిరకాల కానుక బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.కేవలం ఇక్కడ గెలిచి స్కాన్ చేయాలి..రాష్ట్రాన్ని మింగాలి అనే లక్ష్యంతో టూరిస్టులు వస్తారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో మునుపెన్నడు లేనివిధంగా 1700 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి తోడ్పాటు పడిందని కొనియాడారు.మరీ ముఖ్యంగా ఆనాడు బొగ్గుట.. ఈనాడు బొగ్గుట ఎలా ఉందో గమనించాలన్నారు. అదేవిధంగా 34 శాతం సింగరేణి లాభాలను తెచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అని గుర్తుచేసారు.రోళ్ళపాడు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలతో నియోజకవర్గ రైతులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ఫలితాల తరువాత నియోజకవర్గంలోని కొమరారం,బోడు 15 రోజుల్లోనే మండలాలుగా ప్రకటిస్తామని భరోసా కల్పించారు.అసైన్డ్ భూములకు అమ్మకాలు-కొనుగోలు చేసేవిధంగా యజమానులకు పూర్తి హక్కులు కల్పిస్తమన్నారు.తెలుగు తల్లి బిడ్డగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కొరకు పోరాడిన హరిప్రియ నాయక్ గెలుపుకు కృషి చేయాలని,రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో అభివృద్ధి ఏ విధంగా జరిగిందో సంక్షేమ పథకాలు ఎలా అమలయ్యాయో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ పట్టం కట్టాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో కొస్తే సౌభాగ్య లక్ష్మి,రూ.5000 పెన్షన్ ,రూ.400 లకే గ్యాస్, 5 లక్షల జీవిత భీమా అనేక సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. రాజ్యసభ ఎంపీ,నియోజకవర్గ ఇన్చార్జ్ వద్దిరాజు రవిచంద్ర, మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత,మహబూబాద్ జడ్పిటిసి బిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మడత వెంకట్ గౌడ్, కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**Format C-1**

(for Candidate to publish in Newspapers/TV)

**Declaration about criminal cases**

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PRASAD LAKAVATH, H.No:-2-77, GOVINDRALA VILLAGE, KAMEPALLI MANDAL, BHADRADRI KOTHAGUDEM DISTRICT-507182.**

Name of political party : **VIDHYARTHULA RAJAKIYA PARTY**,

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **111-YELLANDU**

I, **PRASAD LAKAVATH** (name of candidate), a candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section of Acts concerned and brief description of offences) |
|---|---|---|---|---|
| 1 | (Case No. yet to be assigned) Additional civil judge, Additional judicial megistrate of first class, Khammam | FIR NO : 40/2014 Police station Karepalli | -PENDING- | 498/A IPC And 3 & 4 Dp Act Ps : Karepalli |

**(B)Details about cases of conviction for criminal offences**

| Sl No | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

*In the case of election to council of States or election to Legislative council by MLAs. mention the election concerned in place of name of constituency

Sd/ - **PRASAD LAKAVATH**

# ఇల్లందు కాంగ్రెస్‌లో జోష్..

**ఇల్లందు,నవంబర్ 19(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. నియోజకవర్గంలో ఈ మధ్య ఎక్కడ చూసినా,ఎవరిని అడిగినా కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ముందంజలో ఉన్నారనే అనే టాక్ ఎక్కువగా వినిపిస్తున్నది. ఏ నోటా విన్నా కోరం పేరు వినిపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ ఎక్కువైంది.ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతుండడం,ఎక్కడికి వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతుండడంతో ఇల్లందు రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. నియోజక వర్గంలో ఇల్లందు, టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలతో పాటు ఇల్లందు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటుంది.నిజానికి మొదటి రోజునుంచి బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ గెలుపు ఖాయంమని ప్రచారం జోరుగా నడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రచారం కొంత డీలా పడినట్లు అనిపించింది.అప్పుడే కాంగ్రెస్ అభ్యర్థిని కాంగ్రెస్ హైకమాండ్ మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు టికెట్ కేటాయించడంతో దారి కోరం వైపు వైపు మళ్లింది.కాంగ్రెస్ శ్రేణులు నాటి నుంచి ఎక్కడా తగ్గేదే లేదు అన్నట్లుగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

**ప్రచారంలో దూకుడు..**

నిజానికి ప్రచారంలో రెండు పార్టీలు దూకుడుగా ముందుకు వెళ్తున్నప్పటికీ ప్రజల్లో మాత్రం ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య పేరు వినిపించడం అధికార పార్టీని టెన్షన్ పెడుతున్నది. తాము గెలుస్తాం అనే ధీమాలో ఉన్నంత మాత్రాన గెలవలేం అనే నిర్ధారణకు వచ్చిన అధికార పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు సైతం ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.గత కొన్ని రోజుల క్రితం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభతో పార్టీ శ్రేణుల్లో మంచి జోష్ వచ్చినప్పటికీ,హరిప్రియ గెలుపు అంత ఈజీ కాదు అనే ఆలోచనలోనే ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తున్నట్లు పార్టీ నాయకులు అంటున్నారు.

**ప్రస్తుతానికి గెలుపు నీదా..? నాదా..?**

గెలుపు నీదా..నాదా..అన్నట్లుగా అవకాశాలు ఇద్దరికీ సమానంగానే ఉన్నప్పటికీ ప్రజానాడి చూస్తే మాత్రం కోరం కనకయ్య సింపతి ఈసారి పనిచేసేలా కనిపిస్తున్నది. ఏకపక్ష నిర్ణయాలతో నియంతృత్వ పాలన చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ దంపతుల మీద ఉన్న అభియోగాలు అదేవిధంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజక వర్గంలో భారీ చేరికలతో ఈసారి మరో మారు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇద్దాం అనేలా ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.